సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్. బి. ఎస్ మార్గ్, ముంబాయి-400001
ఫోన్: 91 22 2266 0502/ ఫ్యాక్స్: 91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

**తేది: 16/10/2019**

## ది సిటీ సహకార బ్యాంకు లిమిటెడ్, ముంబై, మహారాష్ట్ర – బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 (సహకార సంఘాలకు వర్తించేది) సెక్షన్ 56 తో కలిపి, సెక్షన్ 35A క్రింద నిర్దేశాలు – కాల పరిమితి పొడిగింపు

ఏప్రిల్ 17, 2018 నాటి ఆదేశం ప్రకారం, **ది సిటీ సహకార బ్యాంకు లిమిటెడ్, ముంబై, మహారాష్ట్ర,** ఏప్రిల్ 17, 2018 పని వేళల ముగింపు నుండి ఆరు నెలల కాలానికి నిర్దేశాల క్రింద ఉంచబడింది. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా అట్టి నిర్దేశాలను సమయానుసారంగా పొడిగిస్తూ, చివరిగా నిర్దేశాలను ఏప్రిల్ 09, 2019 నాటి ఆదేశం ద్వారా అక్టోబర్ 17, 2019 వరకు పొడిగించడమైనది.

బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 (సహకార సంఘాలకు వర్తించేది) సెక్షన్ 56 తో కలిపి సెక్షన్ 35A క్రింద ఏప్రిల్ 17, 2018 నాటి ఆదేశం ప్రకారం, **ది సిటీ సహకార బ్యాంకు లిమిటెడ్, ముంబై, మహారాష్ట్ర,** ఏప్రిల్ 17, 2018 పని వేళల ముగింపు నుండి ఆరు నెలల కాలానికి నిర్దేశాల క్రింద ఉంచబడి, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా సమయానుసారంగా అక్టోబర్ 17, 2019 వరకు విధించిన నిర్దేశాలు, అక్టోబర్ 15, 2019 నాటి ఆదేశం ద్వారా మరో ఆరు నెలల కాలానికి, అక్టోబర్ 18, 2019 నుండి ఏప్రిల్ 17, 2020 వరకు, సమీక్షకు లోబడి పొడిగించడమైనదిగా భారతీయ రిజర్వు బ్యాంకు తెలియజేస్తుంది.

పై నిర్దేశాల ఇతర నియమ నిబంధనలలో ఎట్టి మార్పులు ఉండవు.

అక్టోబర్ 15, 2019 నాటి ఆదేశం యొక్క నకలు, బ్యాంక్ ప్రాంగణంలో ప్రజల వీక్షణార్థం ప్రదర్శించబడింది.

పైన పేర్కొన్న నిర్దేశాల పొడిగింపు మరియు/లేదా సవరణలు బ్యాంకు యొక్క ఆర్థిక స్థితిలో గణనీయమైన మెరుగుదల పట్ల భారతీయ రిజర్వు బ్యాంకు సంతృప్తికరంగా ఉందని భావించరాదు.

**(యోగేష్ దయాళ్)**
చీఫ్ జనరల్ మేనేజర్

**పత్రికా ప్రకటన: 2019-2020/968**